# మిసిమి

చింతనాత్మక సారస్వతం

2561 బుద్ధజయంతి ప్రత్యేక సంచిక



మాసపత్రిక, మే, 2017 ₹30

ISSN 2454–4329

# మిసిమి

మాసపత్రిక

**"All that we are is the product of what we have thought"**
*- Dhammapada*

**సంపుటి 28** **మే** **సంచిక 5**



ప్రధాన సంపాదకుడు
చెన్నూరు ఆంజనేయ రెడ్డి

సంపాదకుడు
వల్లభనేని అశ్వినీకుమార్

సహాయ సంపాదకుడు
కాండ్రేగుల నాగేశ్వరరావు

సహకార సంపాదకులు
డా. వోలేటి పార్వతీశం
కరుటూరి విజయ్

సాంకేతిక సహాయకులు
పడవల ఉమాశంకర్, చేపూరి రమేష్,
మహమ్మద్ కుర్రముద్దీన్ జీ షాన్,
వేములు రాణి

*సంస్థాపక సంపాదకులు*
**రవీంద్రనాథ్ ఆలపాటి**



*Printed & Published by*
**Bapanna Alapati**
at **Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph. 040-27645536. Cell : 994 951 6567
E-mail : misimi90monthly@gmail.com
misimi_monthly@yahoo.in
www.misimimonthly.com
**e-magazine : www.kinige.com/misimi**
**facebook.com/misimimaasapathrika**
**https://twitter.com/MISIMIMONTHLY**

ప్రతి : ₹ 30/- సంవత్సరానికి : ₹ 360/-
విదేశాలకు ప్రతి : $ 3.00 సంవత్సరానికి : $ 36.00 (by Air Mail)

LIBRARY OF CONGRESS
LCCN
91-903060

ISSN INTERNATIONAL STANDARD SERIAL NUMBER INTERNATIONAL CENTRE
ISSN 2454-4329

YouTube : **Silver jubilee celebrations of MISIMI Telugu Monthly**


# ఈ నెల...


కమ్మతెమ్మెరలు ........ 6

శాక్యముని : సత్యశోధనకు ఒక దృష్టాంతము ........ 8
- *కన్నూరి అలెగ్జాండర్*

ధమ్మచరియ ........ 11
- *డి. చంద్రశేఖర్*

కురుధమ్మ జాతకం ........ 18
- *బొర్రా గోవర్ధన్*

యక్షప్రశ్నలు - బౌద్ధం ........ 27
- *జె. లక్ష్మిరెడ్డి*

నికాయాల అధ్యయనంలో అదనపు కాంతులు ........ 31
- *వావిలాల సుబ్బారావు*

దుఃఖవిముక్తి ........ 37
- *భిక్షు ధమ్మరక్షిత*

ఆనందుడు ........ 39
- *తియ్యగూర సీతారామిరెడ్డి*

బౌద్ధ ధర్మం నేపథ్యంలో -
ధర్మానంద కోసంబీ జీవన యాత్ర ........ 44
- *వేలూరి కృష్ణమూర్తి*

సుహృల్లేఖ ........ 48
- *డా. కోడూరు ప్రభాకర రెడ్డి*

ఎడిటర్స్ డైరీ ........ 51

ఈ జీవితానికి అర్థం ఏమిటి? ........ 52
- *వల్లభనేని అశ్వినీకుమార్*

అతడు లేడు ........ 57
- *అన్నపరెడ్డి బుద్ధఘోషుడు*

ఆంధ్రదేశంలో బౌద్ధ ధర్మం ........ 61
- *డా. సి.వి. రామచంద్రరావు*

విష్ణుకుండినుల బౌద్ధ ధర్మ ఆదరణ ........ 68
- *కొసరాజు వెంకటేశ్వరరావు*

ఆధునిక తెలుగు కవిత్వంలో బౌద్ధం ........ 72
- *డా. ఎ. రవీంద్ర నాయక్*

అంగుత్తర నికాయంలో అపూర్వ విషయాలు ........ 78
- *జల్లి శ్రీరఘుపతిరావు*

విస్మృత బౌద్ధ సిరి - దంతపురి ........ 83
- *బెందాళం క్రిష్ణారావు*

ఇందూరు జిల్లాలో బౌద్ధమతం ........ 86
- *సిద్ధ సాయ రెడ్డి*


| | | **చిత్రకారులు :** |
|---|---|---|
| ***ముఖచిత్రం*** | : కాంతి మూర్తి | కృష్ణసూర్య గర్న్. |
| ***రెండవ అట్ట*** | : శాంత మూర్తి | అజ్ఞాత చిత్రకారుడు. |
| ***మూడవ అట్ట*** | : మాయాదేవి స్వప్నం | పావ్ ఫూ. |
| ***నాల్గవ అట్ట*** | : అంతర్యామి | అజ్ఞాత చిత్రకారుడు. |

అట్టతో కలిపి 100 పుటలు

# శాక్యముని :
# సత్యశోధనకు ఒక దృష్టాంతము

- కన్మూరి అలెగ్జాండర్

ఏదో ఒక దివ్య చేతన, ఒక పవిత్ర నియమం సృష్టిలో అంతర్లీనంగా ఉండి మానవున్ని ఆదుకుంటుంది. ఆ దివ్య చేతనతో తన అనుబంధాన్ని గుర్తించగలవాడు మానవుడొక్కడే. ప్రతి మనిషిలో దివ్యత్వం అంతర్హితంగా ఉంది. సమస్య ఏమిటంటే దానిని మనం గమనించలేకపోవడం. మనం గమనించకపోయినా ఆ దివ్యచేతన నిరంతరం మనలో ప్రవహిస్తూ ఉంటుంది. తన ఇంద్రియాలకు వశుడై మానవుడు తాత్కాలికంగా మరిచిపోయినా... ఏదో ఒక తరుణంలో ఎవరో ఒక జ్ఞాని మనలో నిద్రాణమై ఉన్న ఆ చేతనను తట్టి లేపడం జరుగుతుంది. మనల్ని మన వాస్తవంలో నిలపడం జరుగుతుంది. ప్రతి మనిషిలోను ఈ దివ్య ప్రకృతి ప్రతిఫలిస్తూనే ఉంటుంది. అయితే దానిని గమనించని వారి విషయంలో శిలామయమైన ప్రాంతంలో పడ్డ విత్తనంలాగా అది నిష్ప్రయోజనం అవుతుంది. మనిషి తన దృష్టిని అంతర్ముఖం చేసి తేరిపారచూస్తే... అసంతృప్తి, అవివేకం, అంధకారం మరియు అల్పత్వం కనిపిస్తాయి. అదే అంతర్దృష్టిని మరింత లోతుల్లోకి ప్రసరింపజేస్తే స్థిరంగా ఉన్న దివ్య ధర్మాలు గోచరిస్తాయి. ఆ నిదర్శనాలను జాగ్రత్తగా, మెలుకువతో గమనిస్తే ఉన్నతమైన ఆలోచనలు మనసును నియంత్రించి, క్రమబద్ధంచేసి క్రమంగా అంతర్గతంగా వుండే దివ్యధర్మాన్ని చూడడానికి శక్తినిస్తాయి. ఈ విధానాన్ని తథాగతుడు "విపశ్యన" అని పేర్కొంటాడు.

ధర్మం పయనించే మార్గం ఎప్పుడూ చక్రభ్రమణ రూపంలో ఉంటుందని గమనించనివారు అవివేకులే. "తనవల్లనే తాను మలినుడౌతాడు - తనవల్లనే తాను అమలినుడౌతాడు" అంటుంది ధమ్మపదం. మనిషి స్వభావం అత్యంత సంక్లిష్టమైంది. ప్రతి క్షణం మనం నూతన కర్మను సృష్టిస్తుంటాం. "ఏది విత్తితే దాన్నే పంటగా కోస్తాము" అంటాడు జీసస్. ధమ్మపదం కూడా అదే చెబుతుంది. మనం చేసే ప్రతి పని యొక్క ఫలితం (కర్మ ఫలితం) బండి చక్రం వలే వెంటనంటి వస్తుంది.

"ఎంతోకాలంగా సుదీర్ఘ సంసార చక్రంలో ఓ మనిషి...! నీవు ఎన్నో బాధలను అనుభవించావు. అత్యంత పీడలకు, దురదృష్టాలకు గురయ్యావు. ఎన్నో శ్మసానాలను నింపావు. అన్ని రకాల అస్థిత్వాలతో (క్రిమికీటకాదులు, హీన జన్మతో కూడిన జంతురూపాలు, మానవరూపాలు) నీవు అనంతృప్తి చెందావు. ఈ పునర్జన్మలకు విముఖుడవై వీటన్నింటి నుంచి విముక్తుడవుకమ్ము" అంటూ ఆహ్వానిస్తుంది బౌద్ధం. "పుణ్యైర్యశోలభ్యతే" అన్నారు పెద్దలు. ఈ జన్మలో చూస్తాం... ఒక వ్యక్తి అందరిలాగే విషమ పరిస్థితుల మధ్య జన్మిస్తాడు - నిచ్చెన మెట్లెక్కినట్లు అలవోకగా సాటివారిలో పై మెట్టు చేరుకుంటాడు. అతని స్వయంకృషి సాధన అందరికి అచ్చెరువు గొలుపుతుంది, ఆదర్శవంతమౌతుంది. అతనిలో పట్టుదల సహజాతంగా కనబడుతుంది. అంటే అతని పూర్వ పుణ్యం విషయాలను సమీకరించి అతన్ని వర్చస్వినీ - యశస్వినీ చేస్తుందన్నమాట. ఈ విశ్వ సత్యపు స్వచ్ఛపటం మీద తొలి అడుగు వేసిన వాడు శాక్యముని. శాక్యముని జీవితం వైవిధ్యభరితం. అతని సాధనాపథం వివిధ దశల్లో దివ్యంగా సాగి శిఖరస్థాయిని చేరుకుంటుంది.

1) మొదటి దశ - పూర్వమానసం (A mind of believer) :

శిశుప్రాయం అస్పష్టత ఇక్కడ ఉంటుంది.

2) రెండవ దశ - సామాజిక మానసం (A mind of follower) :

పూర్వపు సిద్ధాంతాలతోటే సరిపెట్టుకుంటుంది.

3) మూడవ దశ – స్వీయ మానసం (A mind of disciple) :

పరిశీలన మొదలవుతుంది.

4) నాలుగవ దశ – విశ్వ మానసం (A mind of an explorer) :

వికాసం కొత్తపుంతలు తొక్కుతుంది.

5) ఐదవ దశ – బుద్ధ మానసం (An enlightenment):

సంబోధిలో ఆనందిస్తుంది.

**1) మొదటి దశ - పూర్వమానసం (A mind of believer) :**

సిద్ధార్థ గౌతముడు ఒక చారిత్రక నేపథ్యంలో జన్మ తీసుకున్నాడు. జన్మతో పాటు రాచరికపు మర్యాదలు, సంప్రదాయాలు, విశ్వాసాలు, రాచ విద్యలు అన్నీ గౌతమునికి వారసత్వంగా సంక్రమించాయి. రాజ ప్రాంగణంలోనే అతని ఎదుగుదల. నాటి సమాజం ఏం చెబితే అది విన్నాడు. అది ఏది ఆచరిస్తే తనూ ఆచరించాడు. వాళ్ళ నమ్మకాలు తన నమ్మకాలైనాయి. మంచి ఏదో, చెడు ఏదో గ్రహించే పని లేదు మనిషికి. ఈ దశలో అన్ని అంశాలు సౌకర్యవంతంగా అతనికి సమకూరాయి ఏ ప్రయత్నం లేకుండానే. ఒక మూడేళ్ళ శిశువు తన స్వగృహాన్నే అంటిపెట్టుకున్నట్లు ఉంటుంది ఈ ప్రాథమిక స్థితి. మరో ఇంటికోసం ప్రయాణం ఆరంభం కాలేదు. అన్వేషణ అవసరం అనిపించదు.

**2) రెండవ దశ - సామాజిక మానసం (A mind of follower):**

ప్రాయం వచ్చేనాటికి చుట్టూ ఉన్న వాతావరణం అర్థంకావడం మొదలుపెట్టింది. ఈ దశలో తన సంప్రదాయాలపై, మతధర్మాలపై అవగాహన పెంచుకుంటాడు గౌతముడు. తన సమాజంతో తాదాత్మ్యం చెందుతాడు. ఇక్కడ కుటుంబం, సంఘం, దేశం ప్రాధాన్యత వహిస్తాయి. మొదటిదశలో కేవలం ప్రేక్షకపాత్ర వహించడం తప్ప మనిషి మరేమి చేయలేడు, నిస్సహాయుడు కూడాను. ఇప్పుడు ఈ రెండవ దశలో మనస్సు ఆలోచన నేర్చింది. అది ఆలోచించే విధానం తన కుటుంబం లాగా, సంఘం లాగే తను సమాజంలో ఒక భాగం. కాకపోతే ఇక్కడ తనకు ఒక బాధ్యత ఉందన్న స్పృహ కల్గింది. ఈ వలయం నుండి బయటపడడం అంత సులువు కాదు. మతమౌఢ్యం, ఛాందస భావాలు, రాజ్య విస్తరణ కాంక్ష్య ప్రబలంగా ఉంటాయి. ఈ మానసిక స్థితి నుంచే నా మతం కోసం, నా రాజ్యం కోసం ఏమి చేయడానికైన వెనుకాడను అను బలమైన సంకల్పం ఉంటుంది. ఈ అజ్ఞానపు పొర సంఘం నుంచి కొంత, అనుభవరాహిత్యం నుంచి కొంత, సూక్ష్మపరిశీలన లేమివల్ల బలపడుతుంది. అంటే ఇక్కడ మనిషి ఏదో ఒక "ఇజం"తో ఒకటవుతున్నాడు. ఇక్కడ విజ్ఞతకు, విచక్షణకు తావులేదు. సంఘంలో కొంత భద్రత మరియు గుర్తింపు ఉంది. కానీ, ఇవేవి మనిషిని సత్య స్థితిలోకి చేర్చలేవు. నీవు కేవలం గుంపులో ఒకడివి మాత్రమే. గౌతముడు ఈ లోపాలన్నింటిని గ్రహించాడు. ధైర్యంగా ప్రతిఘటించాడు.

**3) మూడవ దశ - స్వీయ మానసం (A mind of disciple) :**

ఎపుడైతే మనిషి తానున్న సమాజంలోని లోపాలను, పరిమితులను గుర్తిస్తాడో ఉన్నత లక్ష్యాల వైపు సాగడానికి తపన మొదలవుతుంది. ఇకపై తన సొంత ఆలోచనలకు, అనుభవాలకు ప్రాధాన్యత ఇవ్వడం మొదలుపెడతాడు. సమాజపు పోకడల నుండి, దాని సంకుచిత నమ్మకాల నుండి వేరుపడిపోతాడు. సత్య సందర్శనకై మార్గాలు వెతకనారంభిస్తాడు. తనను తాను సంస్కరించుకోవడంతో మొదలవుతుంది ఆ సాధనా ప్రక్రియ. ఈ స్థితిలో మనిషి ఒక విద్యార్థిలా ప్రతి దాన్ని అధ్యయనం చేయనారంభిస్తాడు. వాస్తవాన్ని కనుగొనడానికైన జిజ్ఞాస మొదలవుతుంది. ఇప్పటి వరకు అంటిపెట్టుకొని ఉన్న సమాజం తనకు ఎలాంటి శాంతిని, తృప్తిని ఇవ్వలేదు. పైగా అసంతృప్తి మిగిల్చింది. శాశ్వత సత్యం గోచరం కాలేదు. అందుకే వైరాగ్యం, నిష్క్రమణాన్ని ఆశ్రయించాడు. ఈ మానసిక పరిణామం సత్యసాధనకు ఉపక్రమించిన ప్రతివారిలో అనివార్యం. ఇది ప్రతి మనిషిలో సంభవించవలసిన మార్పు. శాక్యమునిలో సరిగ్గా ఇదే జరిగింది. నాటి సామాజిక స్థితిగతులన్నీ లోపభూయిష్టమని గ్రహించాడు. ప్రగతి నిరోధక, అడ్డుగోడలని భావించాడు. అందుకే రాజ్యాన్ని, రాజభోగాలన్నిటిని త్యజించి సత్యాన్వేషణకై మొదలుపెట్టాడు. ఈ క్రమంలో సిద్ధార్థుడు అలారకాలమున్ని మరియు ఉద్ధకరామపుత్రున్ని కలిసాడు. కానీ, ఆ సంప్రదాయాలేవి తనకు తృప్తినివ్వలేదు. "తనకు ఉపయోగపడనివీ, చెడ్డవీ అయిన పనులు చేయడం చాలా తేలిక. కానీ ప్రయోజనకరమైనవీ, మంచివీ అయిన పనులు

# ధమ్మచరియ

– డి. చంద్రశేఖర్

“ధర్మ” లేక పాలిలో “ధమ్మ” అనే పదం రకరకాల అర్థాలతో విస్తృతంగా వాడుకలో ఉంది. వాటిలో, యీ సందర్భంగా, చెప్పుకోదగిన ముఖ్యమైన రెండు అర్థాలు యివి: 1. మానవ జీవితం అనుసరించే సహజ నియమాలు లేక సూత్రాలు 2. ఆ నియమాలను లేక సూత్రాలను అనుసరించి మనిషి నిర్వర్తించవలసిన బాధ్యత లేక కర్తవ్యం. మనం ప్రస్తుతం రెండవ అర్థంలో యీ పదం గురించి చర్చించబోతున్నాం. ఇక “చరియ” అనే పదానికి ప్రవర్తన, ఆచరణ, అభ్యాసం, జీవనం అనే అర్థాలున్నాయి. కనుక, ధమ్మచరియ అంటే ధర్మాన్ని ఆచరిస్తూ జీవించటం లేక ధర్మబద్ధమైన జీవనం. ఈ వ్యాసంలో ధమ్మచరియ, ధర్మాచరణ అనే పదాలు ఒకే అర్థంలో ఉపయోగించబడ్డాయి. “మానవ జీవితపు స్వాభావిక ధర్మాన్ని ఆచరించటం ద్వారానే, అది మనకు అందించగల అత్యుత్తమ ప్రయోజనాన్ని పొందగలం” అనేది యీ వ్యాసానికి ముందుగానే అంగీకరించిన ఒక ప్రాతిపదిక.

బుద్ధుడు తాను “బోధించిన దానినే ఆచరించాడు, ఆచరించిన దానినే బోధించాడు (యథావాది తథాకారి, యథాకారి తథావాది) కనుకనే, ఆయన తథాగతుడు” అని అంగుత్తర నికాయం చెబుతుంది. దీన్నిబట్టి, బౌద్ధం అవగాహనతో పాటు ఆచరణకూ అధిక ప్రాధాన్యత యిచ్చిందనే సంగతి స్పష్టమౌతుంది. మరో విధంగా చూస్తే, అవగాహన, ఆచరణకు మధ్య పరిపూర్ణమైన పొందిక లేక సఖ్యతను సాధించటం మానవుడు అందుకోదగిన అత్యుత్తమ లక్షణం అనేది పై వాక్యంలోని అంతరార్థం. అవగాహన, ఆచరణ అనేవి రెండు వేరువేరు అంశాలు ఐనప్పటికి, అవి పరస్పరం విడదీయరానివి. నిజానికి అవగాహన లేకుండ ఆచరణ లేదా ఆచరణ లేకుండ అవగాహన గాని పురోగతి సాధించటం దుర్లభం. ధమ్మచరియ లేక ధర్మాచరణ గురించి ప్రత్యేకంగా చర్చించే యీ సందర్భంలో, పై విషయాన్ని దృష్టిలో ఉంచుకోవటం అవసరం. బుద్ధుని ధర్మం భిక్షువుల కోసమే ఉద్దేశించబడిందని, బుద్ధుని ధార్మిక ప్రణాళికలో గృహస్థులకు స్థానం లేదని అనుకోవటం పూర్తిగా నిరాధారమైన అపోహ. వారివారి అవగాహనా సంసిద్ధతనుబట్టి, బుద్ధుడు వివిధ వ్యక్తులకు వివిధ స్థాయిల్లో ధర్మాన్ని బోధించాడు. అదేరీతిలో ఆయన, ధర్మాన్ని తెలుసుకోవటం లేదా ధర్మాచరణ నుండి ఎవరినీ మినహాయించలేదనేది కూడా వాస్తవం. అయితే, ఎవరు ఏమేరకు ధర్మాన్ని అర్థం చేసుకొని ఆచరిస్తారో, వారు ఆ మేరకు ఫలితం పొందుతారనేది తెలిసిందే.

ధమ్మచరియ అంటే ప్రస్తుతం మనం చేస్తున్న పనులన్నీ వదిలి ఏవో కొత్త పనులు చేపట్టటం లేక సమాజానికి దూరంగా అడవుల్లో, కొండగుహల్లో జీవించటం కాదు. నిజానికి, మన రోజువారి జీవితాన్ని, ధమ్మచరియను వేరుచేసే విభజనరేఖ ఏదీ లేదు. ధమ్మచరియ అంటే మనం ప్రతినిత్యం చేసే పనులను ఒక సరికొత్త దృక్పథంతో, సృజనాత్మకంగా చెయ్యటం; ఇంతకాలం యథాలాపంగా చేసే పనులను సావధానతతో అవగాహనతో చెయ్యటం; బాధ్యతారహితంగా చేసే పనులను బాధ్యతాయుతంగా చెయ్యటం; మనకు యితరులకు హానికరమైన పనులు మాని హితకరమైన పనులు చెయ్యటం. ఇక, ధర్మాచరణ పరిధి చాల విస్తృతమైంది, వైవిధ్యమైంది కూడ. నేలలోని సారాన్ని బట్టి చేనులో పంట పండినట్లు, అవగాహన సంకల్పం ప్రయత్నం వంటి విషయాల్లో గల అంతరాన్ని బట్టి, వివిధ వ్యక్తులు వివిధ స్థాయిల్లో ధర్మాన్ని ఆచరిస్తారని బుద్ధుడు అన్నాడు (క్షేత్ర ఉపమ సుత్తం; సం.ని. 42:7). ఈ ఉపదేశం చివర, “ధర్మంలో ఒక్క పదాన్ని అర్థంచేసుకున్న వారికి సయితం, అది దీర్ఘకాలంపాటు మేలు చేస్తుంద”ని బుద్ధుడు చెప్పిన మాటలు ప్రత్యేకంగా గమనించదగినవి.

ధమ్మచరియ అనే విషయాన్ని సంపూర్ణంగా లేక సమగ్రంగా వివరించే పని ఇక్కడ తలపెట్టలేదు. దానిలో మౌలికమైనవిగా భావించిన కొన్ని అంశాలను మాత్రమే ఈ వ్యాసంలో వివరించటం జరిగింది. అయితే, ఇక్కడ వివరించిన అంశాలు ఒక ఆచరణాత్మకమైన ప్రారంభానికి ఉపకరిస్తాయని, అలాగే, ధర్మాచరణకు సంబంధించిన యితర అంశాల అవగాహనకు, అన్వయానికి కూడ సరైన దిశను సూచిస్తాయని ఆశించవచ్చు.

**అప్రమత్తత:** ధమ్మచరియలో అన్నిటికంటే ముందుగా చెప్పుకోవలసిన విషయం అప్రమత్తత (పాలి–అప్పమాద). అప్రమత్తత అంటే, అలసత్వం, అజాగ్రత్త, ఏమరుపాటు, యథాలాపత్వం లేని సావధాన స్థితి. "మనిషికి అత్యంత మేలుచేసే ఏకైక ధర్మం ఏమిటి?" అన్న ప్రశ్నకు బుద్ధుడు, "మనిషికి అత్యంత మేలుచేసే ఏకైక ధర్మం అప్రమత్తత" అని జవాబిచ్చాడు. మరో సందర్భంలో ఇదే విషయాన్ని మరింత నొక్కిచెబుతూ, "సకల కుశల ధర్మాలకు అప్రమత్తతే మూలం; కుశల ధర్మాలన్నీ అప్రమత్తత పై ఆధారపడినవే; వాటన్నిటిలో అప్రమత్తత అగ్రగామి'' అని బుద్ధుడు విస్పష్టంగా ప్రకటించాడు. నిజానికి, అప్రమత్తత లేకుండా ధమ్మచరియ లేదని చెప్పటం అతిశయోక్తి కాదు.

మనం రోజువారి జీవితంలో చేసే సాధారణమైన పనులు మొదలు అత్యంత ముఖ్యమైన, జటిలమైన, సంక్లిష్టమైన కార్యకలాపాలు అన్నీ అప్రమత్తతతో ముడివడినవని గ్రహించటానికి కొద్దిపాటి పరిశీలన చాలు. మనం ఒక విషయాన్ని గమనించాలన్నా, తెలుసుకోవాలన్నా, అర్థంచేసుకోవాలన్నా లేదా తెలిసిన జ్ఞానాన్ని ఒక పనిలో అన్వయించాలన్నా, ఆ సమయంలో పరధ్యానం లేకుండా సావధానంగా ఉండటం అవసరం. ఒక పని పట్ల మనకు గల ఆసక్తి, దాని ప్రయోజనం, ప్రాధాన్యత, దానిలోని సంక్లిష్టతను బట్టి, వివిధ కార్యకలాపాల్లో మనం ఏమేరకు అప్రమత్తంగా ఉండాలనేది ఆధారపడి ఉంటుంది. అంటే, చేస్తున్న పనిని బట్టి దాని తీక్షణతలో తేడాలు వుండవచ్చు, కానీ అప్రమత్తత అనేదే అసలు లేకుండ జీవితాన్ని సాగించటం దుర్లభం. నిజానికి, అప్రమత్తత అనేది మనిషి సహజాత లక్షణం.

అప్రమత్తత సహజాత లక్షణమైనా, అది అందరిలో ఒకే తీరుగా ఉండదు. వివిధ వ్యక్తులు వివిధ స్థాయిల్లో యీ లక్షణాన్ని కలిగివుండటం, ఒకే వ్యక్తిలో కూడ సందర్భాన్ని బట్టి దాని తీక్షణత మారుతుండటం మనకు తెలుసు. అలాగే, ఒకరు చేస్తున్న పనిలో ఎక్కువ సావధానత ఉన్నప్పుడు అది రాశిలో వాసిలో కూడ మెరుగైన ఫలితాన్నివ్వటం, సావధానత కొరవడినప్పుడు ఆమేరకు ఫలితం కూడ దిగజారటం లేదా పూర్తిగా తారుమారవటం తెలిసిందే. ప్రమత్తత మనిషిని ఎల్లప్పుడు పతనం దిశగానే నడిపిస్తుంది; అప్రమత్తత లేకుండా జీవించే వ్యక్తి ఎంత పతనమౌతాడో తనకే తెలియదు. ఉదాహరణకు, త్వరగా గమ్యం చేరాలనే ఉద్దేశ్యంతో వాహనంపై వేగంగా ప్రయాణిస్తున్న వ్యక్తి ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదానికి గురికావచ్చు; చివరకు, తాను ఎంతమాత్రం ఆశించని 'గమ్యం' చేరవచ్చు!

మనోవిజ్ఞాన దృక్పథంతో జీవితాన్ని విశ్లేషించిన బుద్ధుడు, సహజాతమైన అప్రమత్తత, మనిషి జీవితంలో నిర్వహించే పాత్రను సమగ్రంగా గ్రహించాడు. కనుకనే, మనిషికి ప్రయోజనం కలిగించే అన్ని ధర్మాలలో అప్రమత్తత "అగ్రగామి" అని అన్నాడు. మనిషి జీవితంలో అప్రమత్తతకు గల స్థానాన్ని వివరించటమే గాక, దాన్ని భావనా (అభివృద్ధి) చేసేటందుకు తగిన పద్ధతిని కూడ బుద్ధుడు బోధించాడు. (అప్రమత్తత యొక్క ఆవశ్యకతను నొక్కిచెప్పటానికే యీ వ్యాసం పరిమితం. దానిని సాధన చేసే పద్ధతి యిక్కడ వివరించబడలేదు.)

**ఆధ్యాత్మిక దృష్టి:** "ఆధ్యాత్మిక" అనే పదం నేడు దాని మూలార్థం నుండి పూర్తిగా దూరమై, వక్రీకరించబడిన అర్థంలో వాడుకలో ఉంది. ఈనాడు చాలామంది, ఆధ్యాత్మికత అంటే పరమాత్మ లేక దేవునిపట్ల నమ్మకం, భక్తి, పూజలు, ప్రార్థనలు, పురాణపఠనం, తీర్థయాత్రలు, దీక్షలు, నోములు, వ్రతాలు మొదలైన వాటితో కూడినదని అనుకుంటున్నారు. కాని, ఆధ్యాత్మిక అనే సంస్కృత పదం (పాలి – అజ్ఝత్త) మానవుని 'అంతర్గత' లేక 'మానసిక' సంబంధమైన విషయాలను సూచిస్తుంది. ఇది బాహ్యమైన విషయాలను సూచించే బహిద్ధా, బాహిర అనే పదాలకు వ్యతిరేకార్థంలో విస్తృతంగా ఉపయోగించబడింది. ఉదాహరణకు; బహిద్ధ సుఖం అంటే బాహ్యమైన లేదా భౌతికమైన సుఖం, అజ్ఝత్త సుఖం అంటే అంతర్గతమైన సుఖం లేక మానసిక శాంతి. కనుక,

# కురుధమ్మ జాతకం

*- బొర్రా గోవర్ధన్*

***"తవ సద్ధంచ సీలంచ..."*** *ఇది శాస్త జేతవనంలో ఉన్నప్పుడు హంసలను చంపడానికి ప్రయత్నించిన ఒకానొక భిక్షువు విషయంలో చెప్పిన గాథ.*

**వర్తమాన కథ:** శ్రావస్తి నగరంలో ఇద్దరు మిత్రులుండేవారు. వారిద్దరూ భిక్షువులయ్యారు. ఉపసంపద పొందారు. ఇద్దరూ ఒకేచోట నివసిస్తూ ఉన్నారు. ఒకరోజున వారు అచిరవతి (రప్తి) నదీతీరానికి పోయారు. నదిలో స్నానం చేసి, చీవరాలు ఆరేసి, ఒక చోట కూర్చొని కబుర్లు చెప్పుకుంటూ ఉండగా, ఆకాశ మార్గంలో రెండు హంసలు ఎగురుతూ పోతున్నాయి. వాటిని చూడగానే వారిలోని చిన్న భిక్షువు ఒక రాయి తీసుకొని- "అదిగో... ఆ మగహంస కంటిమీద కొట్టనా..." అన్నాడు.

"నీవు కొట్టలేవు" అన్నాడు పెద్ద భిక్షువు.

"ఈ ప్రక్కనున్న కంటిమీదకాదు. అవతలి కంటిపై కొట్టనా?"

"అది అసంభవం"

"కొంచెం తగ్గు మిత్రమా!" అంటూ చిన్న భిక్షువు మూడు కోణాలు ఉన్న రాయిని ఏరి ఏరి తీసుకుని హంసకు వెనుకగా పోయేలా విసిరాడు. వెనుక నుండి వచ్చే శబ్దాన్నివిని హంస తల వెనక్కి తిప్పింది. అంతే... వెంటనే గుండ్రని రాయిని తీసుకుని వేగంగా విసిరి దాని కంటికి గురిపెట్టి కొట్టాడు. ఆ రాయి ఈ కంట్లోదూరి ఆకంట్లోంచి బైటకు వచ్చింది. హంస గిలగిలలాడుతూ వచ్చి అతని పాదాల దగ్గర పడిపోయింది. ఆ దృశ్యాన్ని ఆ చుట్టుప్రక్కల ఉన్న భిక్షువులు చూసి, పరుగుపరుగున అక్కడికి వచ్చారు. హంసను చూసి-

''ఆయుష్మంతుడా! ఎంతో ఉన్నతమైన ఈ బుద్ధధమ్మంలోకి వచ్చి, ప్రవ్రజించి కూడా ఇలాంటి జీవహింసకు పాల్పడతావా?" అంటూ, భిక్షువుని శాస్త దగ్గరకు తీసుకుపోయారు.

శాస్త, ఆ భిక్షువుతో - "భిక్షూ, నిజమేనా? నీవు ప్రాణి హింసకు పాల్పడ్డావా?" అని అడిగాడు.

"భంతే, నిజమే."

"భిక్షూ! కల్యాణ కారకమైన ఈ శాసనంలోకి వచ్చి కూడా నీవు ఇలా ఎందుకు చేశావు? పూర్వం కొందరు బుద్ధులు పుట్టకమునుపే సంసారులై గృహస్థ జీవనం చేస్తూ కూడా చిన్న చిన్న అకార్యాలు చేయడానికి వెనుకాడేవారు. చేస్తే గజగజలాడేవారు. కానీ, ఇప్పుడు నీవు మాత్రం ఏ కొద్దిగా కూడా కించపడడం లేదు. భయపడడం లేదు. భిక్షువైన వారు తప్పక మనసా, వాచా, కర్మణా... సంయమనం పాటించొద్దా!" అని చెప్పి, ఆ పూర్వ కథను వివరించాడు.

**అతీత కథ:** పూర్వం కురు రాష్ట్రంలోని ఇంద్రప్రస్థ నగరాన్ని ధనంజయ కౌరవ్యుడు పాలించేవాడు. బోధిసత్త్వుడు ఆయన పట్టపురాణి గర్భాన జన్మించాడు. పెరిగి పెద్దవాడై, తక్షశిలకు పోయి విద్యాభ్యాసం ముగించుకొని వచ్చి, యువరాజు అయ్యాడు. ఆ తర్వాత తండ్రి మరణానంతరం రాజయ్యాడు. పది రాజధర్మాల్ని పాటిస్తూ, కురుధమ్మాన్ని ఆచరించేవాడు. కురుధమ్మం అంటే పంచశీల. పంచశీలను పాటిస్తూ పాలన సాగించేవాడు. బోధిసత్త్వుడే కాదు, ఆయన తల్లి (రాజమాత), భార్య (పట్టమహిషి), యువరాజైన తమ్ముడు, పురోహితుడు, మంత్రి, రథసారథి, శ్రేష్ఠి, ద్రోణమాపకుడు (కరణం), ద్వారపాలకుడు, నగరశోభిణి (గణిక) - వీరంతా కురుధమ్మాన్ని ఆచరిస్తూ ఉండేవారు.

***"రాజా మాతా మహేసీ చ, ఉపరాజా పురోహితో;***
***రజ్జుకో సారథి సేట్ఠి, దోణో దోవారికో తథా;***

*గణికేకాదస జనా, కురుధమ్మే పతిట్ఠితాతి!"*

రాజు, రాజమాత, రాణి, ఉపరాజు, మంత్రి, పురోహితుడు, రథసారథి, శ్రేష్ఠి, ద్వారపాలకుడు, కరణము, గణికలు... కురురాజ్యమందలి కురుధర్ములు వీరు. బోధిసత్త్వుడు తన నగరంలో నాలుగు ద్వారాల దగ్గర నాలుగు, నగరం మధ్యలో ఒకటి, తన రాజమందిరం దగ్గర మరొకటి – మొత్తం ఆరు ధర్మశాలలు నిర్మించాడు. ప్రతిరోజూ ఆరు లక్షలు దానం చేస్తాడు. ఇలా ఇతని దానకీర్తి జంబూద్వీపం మొత్తం మారుమ్రోగి పోయింది.

ఆ కాలంలో... కళింగ రాజ్యంలోని దంతపుర నగరాన్ని కాళింగుడు పాలిస్తున్నాడు. ఆ సమయంలో అక్కడ తీవ్ర వర్షాభావం ఏర్పడింది. చుక్క వాన పడక కరువు తాండవించింది. వ్యాధులు ముసురుకున్నాయి. ఇలా అనావృష్టి, కరువు, వ్యాధులు ముప్పేట ముట్టడించే సరికి జనం అల్లాడిపోయారు. గుక్కపట్టి ఏడ్చే బిడ్డల్ని భుజాల మీద వేసుకొని, ఇల్లూ వాకిళ్ళు వదిలిపెట్టి తిరుగుతున్నారు. వారంతా కలసి రాజధాని దంతపురానికి వచ్చారు. రాజభవన ద్వారం దగ్గరకు పోయి విలపిస్తూ హాహాకారాలు చేశారు.

రాజు ఆ ఆర్తనాదాలు విని – "ఏమిటి? ఎవరు? అలా ఆక్రోశిస్తున్నారు?" అని అడిగాడు.

"మహారాజా, మన రాజ్యమంతా అల్లకల్లోలంగా ఉంది. మూడురకాల భయాలతో ప్రజలు అలమటిస్తున్నారు. వానలులేక పొలాలు ఎండిపోయాయి. దానివల్ల రోగాలు చుట్టుముట్టాయి. ప్రజలు ఇళ్ళూ వాకిళ్ళూ వదిలేశారు. ఆకలితో, రోగాలతో కృంగి కృశించి పోతున్న బిడ్డల్ని చేతుల మీద వేసుకొని తమరి దగ్గరకు వచ్చిపడుతున్నారు. ఈ పరిస్థితి పోవాలంటే ముందు వానలు పడాలి" అన్నారు మంత్రులు.

"ఇలాంటి పరిస్థితుల్లో వానలు పడడం కోసం ఇంతకు ముందున్న రాజులు ఏంచేసేవారు?" అని అడిగాడు రాజు.

"దానధర్మాలు చేసేవారు. ఉపవాస దీక్షలు చేసేవారు. శీలం పాటించేవారు. దర్భగడ్డి మీద ఏడురోజులు పడుకునేవారు. అలా చేస్తే వర్షాలు పడేవి" అన్నారు.

''మంచిది'' అని రాజు అలాగే చేశాడు. కానీ వానజాడలేదు. అప్పుడు మంత్రులతో రాజు –

"నేను చేయాల్సింది చేశాను. కానీ వానలు పడలేదు. ఇంకేంచేయాలి?"

"మహారాజా, ఇంద్రప్రస్థ నగరాన్ని పాలించే కురురాజు ధనంజయుని దగ్గర అంజనవర్ణ అనే పట్టపుటేనుగు ఉంది. దాన్ని మన రాజ్యానికి తేగలిగితే వర్షాలు పడతాయి–"

''కురురాజు మహాసేన కలవాడు కదా! సైనిక బలంతోపాటు రథబలం కూడా ఉంది. కాబట్టి, అతణ్ణి ఓడించడం, ఆ ఏనుగుని తీసుకురావడం చాలా కష్టం. కుదిరేపని కాదు."

''మహారాజా, అంతవరకూ పోనవసరం లేదు. కురురాజు మహాదాత. అడిగింది లేదనడు. ఇమ్మంటే రత్నఖచిత కిరీటాన్ని ధరించి, అభిషిక్తమైన తన తలను కూడా ఖండించి ఇవ్వగలడు. తన సమస్త రాజ్యాన్నీ ధారపోయగలడు. అలాంటి దాత. ఏనుగు విషయం గురించి అంతగా ఆలోచించాల్సిన పనిలేదు. అడిగితే ఆయనే దానం చేస్తారు."

"అయితే, ఆయన దగ్గరకు పోయి అడిగి, దానిని తేగల వారెవ్వరు?"

''ఇంకెవరు, బ్రాహ్మణులే మహారాజా!'' అన్నారు మంత్రులు. రాజు వెంటనే బ్రాహ్మణ గ్రామం నుండి ఎనిమిది మంది బ్రాహ్మణుల్ని పిలిపించాడు. వారికి సన్మాన సత్కారాలు చేశాడు. కురురాజు పట్టపుటేనుగుని అడిగి తీసుకురమ్మని పంపాడు. వారు కావలసినంత ధనాన్ని తీసుకున్నారు. ప్రయాణానికి అనుకూలమైన వేషం ధరించారు. పగలంతా ఆగకుండా ప్రయాణం సాగిస్తూ, రాత్రిపూట మాత్రమే విశ్రాంతి తీసుకుంటూ చాలా త్వరగా ఇంద్రప్రస్థం చేరారు. అక్కడ నగరద్వారం దగ్గరున్న ధర్మశాలలో బసచేశారు.

''రాజుగారు దానశాలకు ఎప్పుడొస్తారు?'' అని అక్కడివారిని అడిగారు.

"పక్షానికి మూడుసార్లు – చతుర్దశినాడు, పున్నమినాడు, అష్టమినాడు వస్తారు. రేపు పున్నమి కదా! రేపే వస్తారు" అని చెప్పారు వారు. ఆ మరునాడు తెల్లవారు ఝామునే లేచి, తయారై, అందరికంటే ముందే పోయి, ముందరి ద్వారం దగ్గర నిలబడ్డారు వారు. బోధిసత్త్వుడు పెందలకడనే లేచాడు. స్నానమాచరించాడు. చందనాలు పూసుకొన్నాడు. ఆభరణాలు అలంకరించుకొన్నాడు. ఎంతో చక్కగా అలంకరించిన తన భద్రగజంపై ఎక్కి, తన విశేష పరివారంతో తరలి వచ్చాడు. తూర్పుద్వారం దగ్గర ఆగి, ఏనుగు మీది నుండి దిగి, ఆ ఎనిమిది మందికి ఆహారపదార్థాలు దానం చేసి, వెంటనే ఏనుగుఎక్కి దక్షిణ ద్వారం వైపు వెళ్ళిపోయాడు. ఆ బ్రాహ్మణులకి, రాజు వెంట సైనికులు చాలామంది

# యక్షప్రశ్నలు - బౌద్ధం

*- జె. లక్ష్మిరెడ్డి*

**'యక్షప్రశ్నల'కు దక్షతాయుతమైన జవాబులు:**

**డా.** సురేంద్ర అజ్ఞాత్ హేతువాద జగత్తులో మకుటం లేని మహారాజు లాంటివాడు. ఆయన విశ్లేషణలు అన్ని విధాలైన గుడ్డి నమ్మకాలను కూల్చివేసేవేకాక, తార్కిక, వ్యావహారిక దృష్టితో సుబోధకమైనవి కూడా. హిందూ ధర్మశాస్త్రాల్లో నిష్ణాతుడు కావడంచేత వీరి విశ్లేషణలు సందర్భసమ్మతమైనవిగాను, ఎంతో ప్రామాణికమైనవిగాను ఉంటాయి.

'శవపరీక్ష'ల శృంఖలలో ఆయన 'యక్ష ప్రశ్న'లను మొదటగా తీసుకున్నారు. మహాభారతంలోని వనపర్వంలో వచ్చిన 'యక్ష ప్రశ్న'ల ఆధారంగా ధర్మరాజు అసమానమైన బుద్ధికుశలత, తర్కశక్తి కలవాడని ఏకపక్షీయంగా రుజువు చేసే బలవంతపు ప్రయత్నం ఇన్నాళ్లూ జరిగింది.

అజ్ఞాత్ గారు ఈ విషయంపైన కలం ఝుళిపించడానికి మునుపు 'యక్ష ప్రశ్న' అనే పదానికి హిందూ సమాజంలో ఒక ప్రత్యేకమైన అర్థం ఉండేది. జవాబు చెప్పలేనంత కష్టమైన ప్రశ్నను లేదా పరిష్కారం కనిపించని సమస్యను 'యక్షప్రశ్న' అని అనేవారు. యక్షప్రశ్నను పోలిన, అలాంటి అర్థమే కలిగిన మరో పదం కూడా మనకుంది - 'పీటముడి' అనే పదం.

ఈ పుస్తకంలో డా. సురేంద్ర అజ్ఞాత్ 'యక్షప్రశ్నల'కు తన సుస్పష్టమైన శైలి ద్వారా, ఖండించరాని తర్కం ద్వారా, హేతువాద చింతన ఆధారంగా దక్షతాయుతమైన జవాబులు ఇచ్చారు. అజ్ఞాత్‌గారి లాంటి ప్రసిద్ధ పండితుని 'దక్షతాయుతమైన' జవాబులు లభించిన తర్వాత ఈ 'యక్షప్రశ్నలు' తమ పరంపరాగత అర్థాలు పోగొట్టుకున్నవని నిశ్చయంగా చెప్పవచ్చు. ఎందుచేతనంటే అజ్ఞాత్ గారు తన శక్తివంతమైన కలం ద్వారా ప్రచారంలో ఉన్న ఈ ప్రశ్నల క్లిష్టతను దక్షతతో కూడిన తన జవాబుల ద్వారా తొలగించారు కాబట్టి, అందువల్లనే నేను నా 'ప్రకాశకుని ముందుమాట'కు 'యక్షప్రశ్న'లకు 'దక్షతాయుతమైన జవాబులు' అని పేరు పెట్టాను.

అనేక హిందూ గ్రంథాల రచన బౌద్ధ గ్రంథాలను, వాటి సందర్భాలను, కథలను రూపాంతరం చెందించి లేదా వాటిలో కొన్ని మార్పులు చేసి జరిగిందని నేను నమ్ముతున్నాను. 'యక్ష ప్రశ్న'ల ప్రకరణం కూడా ఈ దోషం అంటకుండా ఉన్నట్లు కనిపించదు. కారణం ఏమంటే, త్రిపిటక బౌద్ధ సాహిత్యంలో కూడా అక్కడక్కడ యక్షప్రశ్నలు ఉన్నాయి. మధుకర పిపలాయన్ గారు 'యక్షప్రశ్నలు' అనే తన వ్యాసంలో ఇలా రాశారు:

"ప్రాచీన బౌద్ధ గ్రంథాల్లో ఆదిమజాతులైన యక్షులకు, గంధర్వులకు సంబంధించిన ప్రేరణాదాయకాలైన సందర్భాలు అనేకం లభిస్తాయి. వీరిలో గంధర్వులు తమ సంప్రదాయాన్ననుసరించి వాద్యయంత్రాల సహాయంతో తమ గాన విద్య ద్వారా జీవనం సాగించేవారు. వారు శాంతస్వభావులు, మర్యాదను పాటించేవారు. కానీ యక్షులు మాత్రం చాలా మాయావులుగా, హింసకులుగా ఉండేవారు. ప్రాచీన ధర్మ గ్రంథాల్లో వారిని ఉపద్రవాలు సృష్టించే రాక్షసుల్లాంటివారిగానే చెప్పటం జరిగింది. అయినా కొందరు యక్షులు శీలవంతులు, ధర్మ పరాయణులుగా కూడా ఉండేవారు. వారడిగే ప్రశ్నలు చాలా గంభీరమైనవిగా, క్లిష్టమైనవిగా ఉండేవి. అందువల్ల 'యక్షప్రశ్న' అనే మాట ఇప్పటికీ 'క్లిష్టమైన ప్రశ్న' అనే అర్థంతో ఒక నుడికారంగా ప్రయోగంలో ఉంది. ప్రాచీన ఆదిమజాతుల్లోని ఈ యక్షుల ఉనికి ఇప్పుడు కేవలం చరిత్రలో మాత్రమే మిగిలి ఉంది. బహుశా వారంతా భారతీయ సభ్యతా - సంస్కృతుల్లో లీనమైపోయి ఉంటారు. కానీ 'యక్షప్రశ్న'ల రూపంలో మాత్రం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Misimi+May+2017**

* * *